విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి

విశాలాంధ్ర - మల్కాపురం: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ చేపడుతున్న ప్రచార జాత బస్సుయాత్రలో భాగంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు, సీపీఐ నేత గండి అప్పారావు ఆధ్వర్యంలో నక్కవానిపాలెం, చైతన్య నగర్, వాయుపుత్ర నగర్ పాత చెక్‌పోస్ట్ ఏరియా వీధులలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు జరగనున్న ఈ యాత్రలో భాగంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు.స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, విభజన చట్టంలో ఉన్న హామీలన్నీ అమలు చేయాలని, ఉత్తరాంధ్ర రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, జాతీయ స్థాయి విద్యా వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతి, గండి రమణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సన్ ఫార్మా గ్లోబల్ హెడ్ గీతం సందర్శన

విశాలాంధ్ర - మధురవాడ: ప్రముఖ ఔషధ తయారీ సంస్థలలో ఒకటైన సన్ ఫార్మా రీసెర్చ్ సెంటర్ గ్లోబల్ హెడ్ డాక్టర్ పల్లె వెంకట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, సైన్స్ కోర్సుల డీన్ ప్రొఫెసర్ కృష్ణ, ఫ్యాకల్టీ డవలప్ మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ, రసా యన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాస రావులతో సమావేశం అయ్యారు. అనంతరం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. గీతంలో పరిశోధనలను, ప్రయోగ శాలల ఆధునికీకరణను వైస్ ఛాన్సలర్ వివరించారు.

పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల పరిధిలో బంగారుమెట్ట పంచాయతీలో గల బాధిపుట్ ఎంపీపీ స్కూల్ అదనపు గదులు నిర్మాణానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రెండు లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎంపీడీవో ఆర్వీఎస్ రమేష్ తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ జేఈ భవన నిర్మాణానికి కొలతలు సైతం తీయడం జరిగిందని ఆ నిధులతో భవన నిర్మాణాలు పూర్తిచేసి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా అదనపు పాఠశాల భవనం నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - జి.మాడుగుల: రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో గురుకుల కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న పద్మకాంత్ ప్రతిభ కనబరిచాడు. జాబలింగ్ క్రీడలో ద్వితీయ బహుమతి సాధించగా, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న వరప్రసాద్ స్కాష్ త్రోలో తృతీయ బహుమతి సాధించారు. వీరిని గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పారయ్య, పీడీ దొన్నుదొర అభినందించారు.

13.78 లక్షల ఫించను సొమ్ము చోరీ

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో వృద్ధులకు, వితంతులకు ఆగస్టు నెలకు సంబంధించిన 511 పింఛనుదారులకు 13,78,500 రూపాయల ఫించను తాలూకు సొమ్ము చోరికాబడినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసారు. వివరాల్లో వెళ్లితే గురువారం మధ్యాహ్నం జానకయ్యపేట పంచాయితీ-2, గ్రామ సచివాలయం యొక్క 511 ఫించనుదారుల ఆగస్టు నెలకు ఫించను సొమ్ము రూ 13,78,500 మధ్యాహ్నం 4 గంటల సమయంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, నక్కపల్లి బ్రాంచి నుండి విత్‌డ్రా సొమ్ము చేసి తీసుకుని గ్రామ సచివాలమునకు ఇద్దరు సచివాలయ సిబ్బంది వస్తుండగా మార్గ మధ్యలో హెటిరో రోడ్డు వద్ద సిబ్బంది 2 వీలర్‌పై వస్తు స్పీడ్ బ్రేకర్ వద్ద స్లోగా వస్తుండగా ఇద్దరు ఆగంతకులు కళ్ళలో కారం చల్లి తడబాటుకు గురిచేసి ఫించను సొమ్ముతో ఉన్న బ్యాగును లాక్కొని వెళ్లిపోయారని ఫిర్యాదు చేశారు. బాధితులు జి.వెంకటేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామ సచివాలయం జానకయ్య పేట-2, ఎ.నానిబాబు, డిజిటల్ అసిస్టెంట్, గ్రామ సచివాలయం, జానకయ్యపేట-2 ఇచ్చిన వివరాల మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఎంపిడివో శ్రీనివాస్ తెలిపారు. దీనిపై స్థానిక ఎస్ఐ శిరిషా సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

8న తిరుపతి బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కోన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రాన్ని రక్షించుకుందాం - దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సీపీఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే భారీ బహిరంగ సభను పార్టీ, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతపరచి 200 రోజులు పనిదినాలు పెంచి రోజుకు 600 రూపాయలు కూలిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశం, రాష్ట్రంలో మహిళలు, దళితులు, గిరిజనలు, మైనార్టీలపై జరిగే దాడులు అరికట్టాలన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు రేఖా సంతోష్, యువజన సంఘం నాయకులు స్వామి పాల్గొన్నారు.

ఏపీ పంచాయతీ పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా దాడి

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర కార్యదర్శిగా చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకునాయుడును నియమించారు. ఈ మేరకు అఖిల భారత్ పంచాయతీ పరిషత్ న్యూఢిల్లీ కార్యదర్శి కేంద్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాజీ ఎక్స్‌పర్ట్ కమిటీ మెంబర్ ఎస్ఎస్ విజయ మిశ్రా చేతుల మీదుగా నియామక పత్రాన్ని న్యూఢిల్లీలో అందజేశారు. ఈ సందర్భంగా దాడి ఎరుకు నాయుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం బలవంతరాయ్ మొహతా, భారతరత్న జయప్రకాష్ నారాయణ కలిసి ఈ పరిషత్‌ను స్థాపించారని అన్నారు. ఇటువంటి గొప్ప సంస్థలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అఖిలభారత్ పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త మునిరెడ్డి, గొల్ల మాల్యాద్రి నాయుడు, దాడి ఎరుకనాయుడును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అనకాపల్లి జిల్లా స్థానిక సంస్థల ప్రతినిధులు తోటి సర్పంచులు అభినందనలు తెలియజేశారు.

ఆప్త వేడుకలకు ముస్తాబైన అట్లాంటా

నేటి నుంచి 15 వసంతాల పండుగ

విశాలాంధ్ర - విశాఖ: అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోషియేషన్ (ఆప్త) 2023 జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 1 నుండి 3 వరకు అమెరికాలోని అట్లాంటాలో నిర్వహిస్తున్నట్లు ఆప్త అధ్యక్షులు కొట్టి ఉదయ్ భాస్కర్ తెలిపారు. ఆప్త ఏర్పడి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 15 వసంతాల పండుగను వైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. అట్లాంటా నగరంలోని గ్యాస్ సౌత్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు జరగనున్న సమావేశాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రముఖులు హాజరుకానున్నారని కన్వెన్షన్ కన్వీనర్ విజయ్ గుడిసేవ తెలిపారు. ఆప్త ఆహ్వానం మేరకు పలువురు మంత్రులు, రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు ఆప్త సభలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా తమ అసోషియేషన్ వార్షిక సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే ఈ ఏడాది 15 వసంతాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

పక్కాగా ఇంటింటా ఓటరు సర్వే: పీవో అభిషేక్

విశాలాంధ్ర - అరకులోయ: ఏజెన్సీలో ఇంటింటి ఓటర్ సర్వే పక్కాగా నిర్వహించామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలియజేశారు. ఎలక్షన్ కమిషన్, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గురువారం అరకులోయ తహశీల్దార్ కార్యాలయంలో జనరల్ ఎలక్షన్‌కు సంబంధించిన అరకు అసెంబ్లీ నియోజకవర్గం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. కొత్తగా ఓటర్ నమోదు తొలగింపు, ఓటర్ కార్డు సవరణ చేయుటకు ఇంటింటా 80% సర్వే చేసి తాత్కాలిక లిస్టు 2,29,272 ఓటర్లుగా తయారు చేశామని చెప్పారు. ఒకటి కంటే ఎక్కువ డూప్లికేట్ ఓటర్ కార్డు ఉన్న 215 ఓటర్ కార్డులను లిస్ట్ నుండి తొలగించామని చెప్పారు. ఓటర్ లిస్టులో నమోదు కానీ 18000 పీవీటీజీల ఓటర్లను కొత్తగా ఓటర్ లిస్టులో నమోదు చేశామని చెప్పారు. ఓటర్ లిస్ట్ నుండి పొరపాటున డిలీట్ అయి ఉంటే తమకు తెలియజేసిన వెంటనే ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలి

విశాలాంధ్ర - అనంతగిరి: స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని జెడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. గురువారం ఎగువ సోభ పంచాయతీ జాముగుడ గ్రామంలో పర్యటించి అధిక ధరలు తగ్గించాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని సంతకాలు సేకరణ చేశారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2 కోట్లు ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసిందని విమర్శించారు. ఈ నెల 4న సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో నిరసన చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, నరాజీ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పశువ్యాధుల నిర్ధారణ కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - వి.మాడుగుల: వెటర్నరీ బయలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సంయుక్త సంచాలకులు డా.చంద్రమౌళి నాయక్ మాడుగులలోని నియోజకవర్గ స్థాయి పశు వ్యాధుల నిర్ధారణ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఇంతవరకు ఎన్ని శాంపిల్స్ తనిఖీ చేశారో ల్యాబ్ టెక్నీషియన్ కుమారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు, ఉమ్మడి విశాఖ జిల్లా పశు వ్యాధుల నిర్ధారణ కేంద్రం పశు వైద్యాధికారి డాక్టర్ హిమజ, డాక్టర్ మణిలక్ష్మణ్, పశుసంవర్ధక సహాయకులు చంద్రరావు పాల్గొన్నారు.

పెట్టుగొళ్లపల్లిలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో పెట్టుగొళ్లపల్లి గ్రామంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గురువారం ఉదయం కలెక్టర్ గ్రామాన్ని సందర్శించిన సందర్భంలో చెత్తాచెదారం కనపడడంపై పంచాయతీ కార్యదర్శి పిలిచి ప్రశ్నించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోతే ఎలా అన్నారు. మరల గ్రామంలో ఇటువంటి లోపాలుంటే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రంలో సేవలపై ఆరా తీసి కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశించినా పట్టించుకోరా....?

ఇంటిపై నుండి వెళ్తున్న వైర్లు, పక్కనే కొత్తగా వేసిన విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇంటి శ్లాబు పై భాగం నుండి వెళ్తున్న విద్యుత్ వైర్లను తొలగించి, లైను మార్చాలని స్వాక్షాత్తు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చెప్పినా విద్యుత్ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన జిగటాల కుమారి ఆరోపించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో తన ఇంటి పై భాగం నుండి విద్యుత్ వైర్లు వెళ్తున్నాయని జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇంటి పై నుండి వెళ్తున్న వైర్లను తొలగించేందుకు సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం పక్కన కొత్తగా మరో స్తంభాన్ని విద్యుత్ సిబ్బంది వేశారని తెలిపారు. అయితే విద్యుత్ వైర్లు మార్చలేదని తెలిపారు. విద్యుత్ వైర్లు మార్చాలని జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేసినా విద్యుత్ అధికారులు వైర్లు మార్చలేదని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అరట్లకోట గ్రామంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఏఈని పిలిపించి సమస్య పరిష్కారం చేయాలని, కొత్త విద్యుత్ స్తంభం వేసి, ఇంటిపై ఉన్న వైర్లు తొలగించి లైను మార్పు చేయాలని ఆదేశించారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశించినా విద్యుత్ శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని జిగటాల కుమారి తెలిపారు. ఈవిషయమై విద్యుత్ ఏఈ లక్ష్మినారాయణను వివరణ కోరగా సమస్య తమ దృష్టికి వచ్చిందని విద్యుత్ స్తంభం వేసి, వైర్లు మార్చేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. అయితే వైర్లు మార్చేందుకు గ్రామ సర్పంచ్ అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. ఆప్రాంతంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపడితే వైర్లు అడ్డు వస్తాయని తెలిపారన్నారు. షిఫ్టింగ్‌కు దరఖాస్తు చేసుకొని చార్జీలు భరిస్తే వైర్లు మారుస్తామని తెలిపారు.

నిలిచిన రిజిస్ట్రేషన్లు... బోసిపోయిన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: నిత్యం కళకళలాడుతూ కనిపించే సబ్ రిజిస్టర్ కార్యాలయాలు గురువారం బోసిపోయాయి. గత రెండు రోజులుగా పెన్‌డౌన్ పేరుతో డాక్యుమెంట్ రైటర్లు నిరసన కార్యక్రమం చేపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని నిలిపివేయాలని దస్తావేజు లేఖరులు డిమాండ్ చేస్తున్నారు. కక్షిదారులు వారికి పరిచయం ఉన్న డాక్యుమెంట్ రైటర్ల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వస్తుంటారు. వీరంతా నిరసన తెలియజేయడంతో రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు ఎవరు రాలేదు. ఈసీ, మార్కెట్ వాల్యూ ఇలాంటి చిన్న చిన్న పనులు నిమిత్తం వచ్చే వారు కూడా కరువయ్యారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త రిజిస్ట్రేషన్ విధానాలవల్ల తాము పూర్తిగా నిరుద్యోగులుగా మారిపోతామని ఎన్నో ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకుని ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్డు ప్రైమ్ 2.0 విధానాన్ని నిలిపివేయాలన్నారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం నాయకులు ఎస్.హెచ్.వి.రామకృష్ణ, అక్కిరెడ్డి త్రినాథ్, లక్ష్మీనారాయణ చంద్రశేఖర్, మురళీకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: డాక్యుమెంట్ రైటర్లు రెండో రోజు సమ్మెను కొనసాగించారు. రాష్ట్ర ప్రభుత్వం దస్తావేజులు తయారీలో నూతన విధానం ప్రైమ్ 2 ద్వారా డాక్యుమెంట్ రైటర్లు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే ప్రైమ్ 2 విధానాన్ని ఉపసంహరించుకోవాలని డాక్యుమెంట్ రైటర్ల జీవితాలతో ఆటలాడుకోవద్దని మండల డాక్యుమెంట్ రైటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏనుగులు సత్యారావు పేర్కొన్నారు. ఆనందపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేని, ప్రజలకు నష్టం కలిగే విధంగా లోపభూయిష్టంగా ఉన్న, లీగల్ కాంప్లికేషన్స్ తలెత్తే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మరి పిల్లి ప్రసాద్‌రావు, వేణుగోపాలరావు, గణేష్, పార్థసారథి, చిన్న గణేష్, నవీన్ కుమార్, రామకృష్ణ, చిన్నారావు, పాత్రుడు, మూర్తి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గిరి ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు: గిరి ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. మండలంలో గురువారం ఆమె ఆకస్మికంగా పర్యటించి బిర్రిగూడ బ్రిడ్జ్ పనులను పరిశీలించారు. ఇటీవల బిర్రగూడ గెడ్డ వద్ద ప్రవాహానికి బైకులు కొట్టుకుపోయి, మరొక చోట గెడ్డ దాటలేక గర్భిణీ మృతి చెందారన్న వార్తలపై ఆమె స్పందించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. వంతెన నిర్మాణానికి రూ.3.55 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని నిర్మాణ పనులు ప్రారంభించే సమయంలో వర్షాలు భారీగా పడడంతో పనులు ప్రారంభించడం ఆలస్యమైందన్నారు. ఆ సమయంలోనే ప్రవాహానికి బైకు కొట్టుకుపోయే సంఘటన జరిగిందన్నారు. ప్రస్తుతం గెడ్డ మీద వంతెన నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఐదు నెలలో నిర్మాణం పూర్తి చేసుకొని రాకపోకలకు అందుబాటులోకి రానుందన్నారు. ఇదే గెడ్డపై లక్ష్మీపురానికి ముందు రూ.3.32 కోట్లతో మరో బ్రిడ్జి, లక్ష్మీ పురానికి సమీపంలో ఇదే గడ్డపై రూ.3.22 కోట్లతో వేరే వంతెన నిర్మాణం జరుగుతున్నాయన్నారు. అనంతరం జోలాపుట్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు.

నిర్మాణంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం పీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీ టీసీలు మజ్జి సుబ్బలక్ష్మి, కమల సర్పంచ్ వి.రమేష్ భాగ్యవతి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, సచివాలయ కన్వీనర్లు రాంప్రసాద్, వైసీపీ నాయకులు జయదేవ్, లక్ష్మీపురం ఎంపీటీసీ, వైసీపీ కార్యకర్త నీల కృష్ణ, భాస్కర్‌రావు, ఎంపీటీసీ రాము లమ్మ, సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

చెత్తతో రోగాలు - పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇంటి ముందు చెత్తతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని అరట్లకోట గ్రామానికి చెందిన జిగటాల కుమారి ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి ముందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. కేంద్రం నిర్వహణకు గ్రామంలో ఉన్న చెత్త తీసుకొచ్చి ఇంటి ముందు కేంద్రం పక్కన వేస్తున్నారని తెలిపారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేసి సుమారు రెండున్నర ఏళ్ల అవుతున్నా నేటికి వినియోగంలోకి రాలేదని తెలిపారు. అయినా చెత్త తీసుకొచ్చి ఇంటి ముందు పడేస్తున్నారని తెలిపారు. చెత్త వల్ల దుర్వాసనలతోపాటు, వ్యర్థాలతో రోగాల బారిన పడుతున్నామని కుమారి తెలిపారు. ఆస్థలంలో చెత్త వేయవద్దని పలు సార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. ప్రస్తుతం వేసిన చెత్తను తీసివేయాలని, మరలా చెత్త వేయకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కుమారి కోరారు. ఈవిషయమై పంచాయతీ కార్యదర్శి డి.విజయరాజును వివరణ కోరగా గతంలో పంచాయతీ స్వీపర్లు ఆప్రాంతంలో చెత్త వేసేవారని, వేసిన చెత్త సంపద తయారీ కేంద్రం పనిచేయక తగలబెట్టేవారమని తెలిపారు. అయితే ప్రస్తుతం అక్కడ ఉన్న చెత్త చుట్టు పక్కల ఇళ్లలోని వాళ్లు వేస్తున్నారని, చెత్తను తొలగించి, తిరిగి ఆ ప్రదేశంలో వేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర - నక్కపల్లి: నక్కపల్లి 50 పడకల ప్రభుత్వాసుపత్రిని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి గురువారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని వార్డుల్లోకి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వైద్యుల గదులు పరిశీలించి, వారు ఏ ఏ సేవలు సకాలంలో అందిస్తున్న పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యశ్రీ వార్డుకు సంబంధించి ఆరోగ్య మిత్రలు అందిస్తున్న సేవలపై అడిగి రికార్డులను తనిఖీ చేశారు. హెటిరో యాజమాన్యం చైర్మన్ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ఆదేశాల మేరకు ఆసుపత్రి ఆవరణలో మంచినీటి ప్లాంట్‌ను నిర్మిస్తుండడంతోపాటు ఆసుపత్రిలో రోగులకు అవసరమైన స్కానింగ్ యంత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలియడంతో యాజమాన్యాన్ని అభినందించారు. ఇక్కడకు వచ్చిన కంపెనీ ప్రతినిధులు సుబ్బారెడ్డి, సుధాకర్లు కలెక్టర్‌ను కలిశారు. కాగిత పంచాయితీకి ఏకగ్రీవ నిధులు వచ్చేలా చూడాలని సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ కోరారు. నక్కపల్లి డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయింపు ఆమోదం చేయాలని వీసం నానాజీ కోరారు. పాయకరావు పేట నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, తహశీల్దార్ అంబేద్కర్, ఉప తహశీల్దార్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, మాజీ ఎంపిటిసి దండు బలరామరాజులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులందరికీ పీఎం కిసాన్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: జిల్లాలో అర్హులైన రైతులందరికీ పీఎం కిసాన్ పొందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుండి తహశీల్దారులు, వ్యవసాయాధికారులు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటింటి ఓటరు సర్వే, పివిటిజి ఓటరు నమోదు, పి.ఎం. కిసాన్ ఆధార్ లింకేజి, భూముల రీ సర్వే పురోగతిపై సమీక్షించారు. వెబ్ ల్యాండ్‌లో పొందుపరిచిన రైతులందరికీ పి.ఎం. కిసాన్ అందించాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ రైతుల వివరాలు గిరిభూమిలో నమోదు చేయాలని అన్నారు. ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మృతి చెందిన ఓటర్లును పక్కాగా నిర్ధారణ చేసుకుని నోటీసు జారీ చేసి ఓటు తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. పి.అంబేద్కర్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.సంద్, తహశీల్దారులు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కమిషనర్‌కు రాఖీ కట్టిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావులకు గురువారం రాఖీ కట్టి తన సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అన్నా చెల్లెల అనుబంధానికి చిహ్నం రాఖీ పండుగన్నారు. నిరంతరం ప్రజాసేవలో అందరం కలసి ఒకే కుటుంబంలా పనిచేయడం జరుగుతుందన్నారు.

సంపూర్ణ నిత్య రూపంలో అప్పన్న స్వామి



విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారికి శ్రావణ పౌర్ణమి సందర్భంగా కరాళ చందన సమర్పణ జరిగింది. చందనోత్సవం అనంతరం వైశాఖ, జ్యేష్ఠ ఆషాఢ పౌర్ణమి రోజుల్లో మూడేసి మణుగుల చొప్పున నాలుగు విడతల్లో సుమారు అయిదు వందల కిలోల సుగంధ భరిత చందనాన్ని స్వామికి సమర్పించారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, అర్చక బృందం, ఏఈఓ సూర్య భ్రమరాంబ ఆధ్వర్యంలో కరాళ చందనం పేరిట జరిగిన చందన సమర్పణ చేశారు. కర్నూలు ఎం.పి. సంజీవ్ కుమార్ తమ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు.

పౌర హక్కులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - పరవాడ: పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సీఐ పెదిరెడ్ల ఈశ్వరరావు అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గురువారం కలపాక పంచాయతీ ఎస్సీ కాలనీలో పౌర హక్కులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శాంతిభూషణ్, మండల ఇంజినీరింగ్ ఏఈ రామారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీతోనే గిరి గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: వైసీపీతోనే గిరి గ్రామాల అభివృద్ధి సాధ్యమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చెప్పారు. ఇక్కడి మండలంలోని కితలంగి పంచాయతీ పరిధి లోనున్న పాడి, పిపోల్ గుడ, దూద్ గూడ, రంజి సింగ్ రంగిసింగ్ గుడ, దేవాలయం గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుమారు 387 గడపలను సందర్శించి పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బాగా ఈశ్వరి, జెడ్పీటీసీ చాటారి జానకమ్మ, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, వైసీపీ మండల నాయకులు సింహాచలం, కృష్ణారావు, గోపాల్ శెట్టి, చిరంజీవి, గణపతి, బాలు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



విశాలాంధ్ర - గొలుగొండ: షెడ్యూల్ ఏరియాలో పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు జరిపి గ్రామ సభలు నిర్వహించి సహజ వనరులను కాపాడాలని కోరుతూ అమరావతిలో గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి వినతిపత్రం అందించినట్లు పీసా చట్టం అమలు కమిటీ కన్వీనర్ డి.ప్రసాద్ తెలిపారు. ఏజెన్సీలో పీసా చట్టం అమలు చేయకపోవడం వల్ల సహజ వనరులు దోపిడీకి గురవుతున్నాయని అన్నారు. గ్రామసభలు పారదర్శకంగా నిర్వహించి ఎన్నికలు నిర్వహించాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రాష్ట్ర కార్యదర్శి జక్కు నరసింహమూర్తి, అల్లూరి సీతారామరాజు జిల్లా నాయకులు ఆర్.అప్పారావు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ అమ్మవారి పండగ

విశాలాంధ్ర - పరవాడ: పరవాడలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు నుంచే ఆలయంలో పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, ఎంపీపీ పైలా వెంకట పద్మలక్ష్మీ, జడ్పీటీసీ పైలా సన్యాసి రాజు, వైసీపీ రాష్ట్ర సీఈసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు తదితరులు పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గుడి వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వైసీపీ నాయకులు రెడ్డి శ్రీను, బండారు రామారావు, టీడీపీ నాయకులు బొండా పన్నిదేముడు, వియ్యపు చిన్న, పైల సన్యాసిరావు మాస్టర్, పైల రామచంద్రరావు, బండారు సత్యనారాయణ, పైల చినక్కునాయుడు, పైల బుజ్జి, పైల కృష్ణ, చుక్క వెంకట్రావు, మరిడిమాంబ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

22 కేజీలు గంజాయి పట్టివేత

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ సర్కిల్లోని, మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం మోతుగూడెం పోలీసులు ఓ మినీ వ్యాన్‌లో తరలిస్తున్న 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే లక్కవరం జంక్షన్ వద్ద గురువారం ఎస్ఐ గోపాలరావు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా సీలేరు, డొంకరాయి, మోతుగూడెం మీదుగా మహారాష్ట్ర వెళు ్ర వెహికల్ మినీ వ్యాన్ చెక్ చేయగా వ్యాన్లో 22 కేజీల గంజాయి పట్టుకోవడం జరిగింది. ముగ్గురు ముద్దాయిలుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టుబడిన గంజాయి విలువ ఒక లక్ష పదివేలు రూపాయిలు ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

కెమిస్ట్రీ అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు

విశాలాంధ్ర - రాంబిల్లి: మండలంలోని లాలం కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రసాయన శాస్త్రం (కెమిస్ట్రీ) బోధించుటకు అతిథి అధ్యాపకులు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. పని చేయుటకు ఆసక్తి గల ఎం ఎస్ సి కెమిస్ట్రీ చదివిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు 50% మార్కులు సాధించి ఉండాలి. నెలకు రూ// 10,000 చెల్లించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటాతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, లాలం కోడూరు ఆఫీస్ లో ఈనెల 5వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

గడ్డి కత్తిరించుకునే యంత్రం ప్రారంభం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని జైతవరం గ్రామంలో రైతుభరోసా కేంద్రం ద్వారా గడ్డి కత్తిరించుకొనే యంత్రమును సర్పంచ్ కోడూరు సత్యవతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడ్డి చిన్న చిన్న ముక్కలుగా తయారు చేసుకొనుటకు ఈ మిషన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వైకాపా మండల సచివాలయ కన్వీనర్ ఈర్ల చైతన్య, వైకాపా మండల అధ్యక్షురాలు కూరచా కుమారి, కూరచా రామకృష్ణ, కూరచా లక్ష్మణ్, కోడూరు గోవిందరావు, పసువర్ధక సహాయకులు ఎం.శ్రీనివాసరావు వాలంటీర్ కూరచా రాము రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు

శ్రీ ప్రకాష్‌లో ఓనమ్ సంబరాలు



విశాలాంధ్ర - పాయకరావుపేట: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో ఓనమ్ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థినులు కేరళ సాంప్రదాయ రీతిలో దుస్తులు ధరించి, అలంక రించుకొని ముగ్గులు వేసి, నృత్యాలు, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వివిఎస్ఎస్ భానుమూర్తి, అకడమిక్ ఇన్‌ఛార్జి డి.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర - చింతపల్లి: వైసీపీ ప్రభుత్వం 90 శాతం రాయితీపై అందిస్తున్న రాజ్‌మా విత్తనాలను సద్వినియోగం చేసుకొని గిరి రైతులు గంజాయి సాగుకి దూరంగా ప్రశాంత జీవనం గడపాలని కుడుముసారి పంచాయతీ సర్పంచ్ బోండా కాంతమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజ్మా చిక్కుళ్ళ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఆ పంచాయతీ రైతు భరోసా కేంద్రం వద్ద నిర్వహించారు. వ్యవసాయమే కాకుండా అంతర్ పంటల సాగు తో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ వార్డు సభ్యుడు బోండా సింహాచలం, మాజీ ఎంపీటీసీ సుబ్బారావు, రైతు భరోసా కేంద్రం ఇన్చార్జి సౌందర్య, ఇన్‌చార్జ్ మహిళా సంరక్షకురాలు రమణమ్మ, సహదేవ్, రాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై సీపీఎం ప్రచారం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం సిపిఎం పార్టీ నాయకులు మండలంలోని అరకు సంత గ్రామంలోని ప్రచారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ముద్రించిన కరపత్రాలను గ్రామంలో గల వివిధ కిరాణా సాపుల యజమానులకు పంచి పెట్టడంతో పాటు ప్రధాన రహదారిలో వాహన చోదకులకు పత్రాలను అందజేసి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వతిరేక విధానాల వల్ల దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెప్పారు. జీవో నంబర్ 3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలని, అలాగే ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌బి పోతురాజు, మండల నాయకులు గసభ పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, పాంగి సత్యనారాయణ, పాంగి పాంగి డొంబు, పాంగి మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ నాగమ్మకు ఘన సన్మానం

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ నాగమ్మకు గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రెసిడెంట్ అరకుబారికి లచ్చన్న, దుంబ్రిగుడ మండల ప్రెసిడెంట్ బురిడీ విక్రమ్ దేవ్‌లు

పుష్పగుచ్ఛాన్ని అందించి దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించి స్వాగతించారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నిత్యావసర సరుకులను ప్రతి నెలలోని ప్రభుత్వం నిర్దేశించిన తేదీల్లో రేషన్ కార్డు వినియోగదారులకు అందించి రేషన్ వినియో గదారుల నుంచి బాధ్యతయుత సేల్స్ మెన్‌లుగా ప్రజా మన్ననలు పొందాలని సన్మాన కార్య క్రమానికి హాజరైన సేల్స్ మెన్‌లకు తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల్లో గల డిఆర్ డిపోల సేల్స్‌మెన్లు తుడుము సాంబమూర్తి, ఏడుకొండలు, నారాయణ, సింహాద్రి, నగేష్, అంబ్రి పాల్గొన్నారు.

శ్రీ మరిడమ్మకు గాజుల అలంకరణ

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల గ్రామంలో ఖండివరం వెళ్లే దారిలో వెలసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారిని శ్రావణమాసం సందర్భంగా గురువారం శ్రీ మరిడిమాంబ రైతు సంఘం ఆధ్వర్యంలో గాజుల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న ఐసీడీఎస్ అధికారులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం మల్లవరం గ్రామంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని నర్సీపట్నం ఐసిడిఎస్ అధికారులు గురువారం అడ్డుకున్నారు. నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఒ మేరీ సువార్త ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామానికి వెళ్లి బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్ వివాహం వల్ల జరిగే నష్టాలను వివరించారు. మైనారిటీ తీరేంత వరకు వివాహం జరపించవద్దని ఆమె తల్లిదండ్రులకు సూచించారు.

జీవామృతం తయారీపై అవగాహన

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం నారాయణరాజుపేట గ్రామంలో గురువారం కోనే రాము వరి పొలానికి డిఎపి బదులుగా ద్రవజీవామృతం తయారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టేట్ ఆఫీసర్ కల్పన పంటలను

పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్రవజీవామృతం తయారు చేయడం వల్ల సూక్ష్మజీవులు వృద్ధి చెంది పంటలు మంచి ఆరోగ్యకరంగా పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పి.అరుణ్‌కుమార్, సుదర్శన్, రమణమ్మ, మంగమ్మలు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రలోనే ఉత్తమ పీఏసీఎస్‌గా గుర్తింపు పొందడం గర్వకారణం

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో నాగులపల్లి గ్రామంలో గల పిఎసిఎస్‌నందు గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు మల్ల ఉమామహేశ్వర అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. ఉత్తరాంధ్రలోనే ఉత్తమ పిఎసిఎస్‌గా గుర్తింపు పొందడం ఎంతో గర్వకారణం అని ఆనంద వ్యక్తం చేశారు. అలాగే ఈ సంవత్సరంలో సుమారుగా 21 లక్షల లాభాలు ఆర్జించిందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 మంది సీనియర్ సంఘ సభ్యులకు ఉత్తమ సహకార రైతులకు గుర్తించి వారికి చిరు జ్ఞాపకాలు బహుకరించి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంఘ సభ్యులు, సిబ్బంది కార్య నిర్వహణ అధికారి మల్ల స్వామి పాల్గొన్నారు.

సొమ్ము కొట్టు..... ఇల్లు కట్టు...

ఇదీ చోడవరం పంచాయతీల పరిస్థితి

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం మేజర్ పంచాయతీతోపాటు చుట్టుపక్కల గాంధీ గ్రామం, నరసయ్యపేట, గోవాడ తదితర గ్రామాల్లో పంచాయతీ అధికారులు, అధికార పార్టీ పాలక వర్గాలు " సొమ్ము కొట్టు, ఇల్లు కట్టు" అన్న చందంగా మారారు అని బాధిత గృహ నిర్మాణ యాజమానులు ఆరోపిస్తున్నారు. ఇల్లు కట్టుకోవాలి అంటే పంచాయతీ అనుమతులు కోసం ఫ్లోర్ కో రేటు, కుర్చీ కో రేటు చొప్పున లక్షలాది రూపాయలు చెల్లించాల్సిందే. లేదా అనుమతులు లేవంటూ ఆయా ఫైళ్ళను త్రోసిపుచ్చి, అక్రమ నిర్మాణాలు గా చూపిస్తున్నారని భవన నిర్మాణ దారులు ఆందోళన చెందుతున్నారు. అధికార వై.సి.పి.పాలనలో ప్రధానంగా చోడవరం లో లంచాధినేతలు రాజ్యమేలుతున్నారు అని పలు ప్రజా సంఘాలు, నియోజకవర్గ ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అధికారులు, పంచాయతీ పాలక వర్గాల లంచావతారం పై స్థానిక ఎమ్మెల్యే తో పంచాయతీ చేస్తే, లక్షల రూపాయలు చాలవని అంతకు మించి కలెక్షన్లు అవుతున్నాయని బాధిత భవన నిర్మాణ దారులు వాపోతున్నారు. అక్రమార్కుల కోసం ఏ.సి.బి. వంటి నిఘా సంస్థలు "లంచం పుచ్చుకోవడం నేరం, ఇవ్వడం నేరం" అంటూ కేవలం పేపర్లలో ప్రకటనలు చేసి, ప్రతివాధులు అధికార పార్టీ కు చెందిన వారైతే మిన్నకుంటున్నారని ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణం కోసం పంచాయతీ అనుమతులు కోసం చేసేది లేక, లక్షల్లో లంచాలు సమర్పించి జి ప్లస్ 3/4 నిర్మాణాలు దర్జాగా చేపడుతున్నారు. పంచాయితీరాజ్, మున్సిపల్ చట్టం ప్రకారం సెట్ బాక్స్ (డ్రైనేజీ, రస్తా, ప్రభుత్వ వినియోగం తదితర మైనవి) వదిలి, నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ బహుళ అంతస్థుల భవనాలు నిర్మించాలి. కానీ, అందుకు భిన్నంగా లంచమిచ్చాం, మాకేం కాదులే అంటూ ఇష్టానుసారం బహుళ అంతస్థులు నిర్మించి, ప్రభుత్వ అనుమతులు పొందని ఆయా ఫ్లాట్లను తక్షణమే అమ్మకాలు జరిపి చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై పంచాయతీ, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, బాధిత భవన నిర్మాణ దారులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లా స్థాయి క్రీడల్లో దివ్యాంగ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - రావికమతం: చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష - పాఠశాల విద్యాశాఖ, రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ సెంటోనియల్ వారి సమన్వయంతో నిర్వహించిన జిల్లా సాయి దివ్యాంగుల క్రీడా పోటీల్లో 236 దివ్యాంగ విద్యార్థులు వివిధ కేటగిరీ పోటీలలో పాల్గొనగా, వారిలో రావికమతం మండలానికి చెందిన శారీరక వైకల్యం కేటగిరిలో షాట్ పుట్, జావిలెన్ త్రో సీనియర్ విభాగంలో చినపాచిలకు చెందిన కోసూరు లోకేష్ ప్రథమస్థానంలో నిలువగా, పాక్షిక దృష్టిలోపం విభాగంలో జెడ్ కొత్తపట్నం చెందిన కురస సిద్ధార్థ షాట్ పుట్, జావిలెన్ త్రో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలవగా, మానసిక వైకల్యం జూనియర్ విభాగంలో మేడివాడ ఉన్నత పాఠశాలకు చెందిన బత్తిన లిఖిత, మైచర్ల నిఖిల్‌లు స్లోవాక్, 50 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానాలను పొందగా, వియ్యపు హరీష్‌లు వంద మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం సాధించగా, శారీరిక వైకల్యం సీనియర్ కేటగిరీలో 100 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానాన్ని గెలుపొందినట్టు ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు తెలిపారు. విజేతలకు అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారిణి ఏం.వెంకట లక్ష్మమ్మ, రోటరీ క్లబ్ ఆఫ్ విశాఖ సెంటోనియల్ ప్రెసిడెంట్ కే.వి.వి.ఎస్ మూర్తి, అనకాపల్లి సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త బి.శకుంతల, చోడవరం మండల విద్యాశాఖ అధికారిణి జయలక్ష్మి చేతుల మీదుగా మెమొంటో, సర్టిఫికెట్‌లను అందించినట్టు మహాలక్ష్మీ నాయుడు అన్నారు. గెలుపొందిన దివ్యాంగ విజేతలను, మేడివాడ స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడును, ప్రత్యేక ఉపాధ్యాయుడు జగన్నాథం నాయుడులను జిల్లా విద్యాశాఖ అధికారిణి ఏం.వెంకట లక్ష్మమ్మ, జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త శకుంతల అభినందించారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: ఆడారి

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు ఇందిరానగర్‌లో అప్పాజీ టవర్స్ దగ్గర సిసి రోడ్లు, డ్రైన్లు రిపేర్లు, ప్యాచ్ వర్క్స్, బాపూజీ నగర్‌లో సామాజిక భవనం ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం, సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం పనులకు జీవీఎంసీ నిధులతో సుమారు 34 లక్షల రూపాయలతో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపీ.ఎం.ఎస్.ఎం.ఇ.డి.సి చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. పెరాలసిస్‌తో బాధపడుతున్న ఒక వ్యక్తికి తన సొంత నిధులతో ప్రతినెల పెన్షన్ ఇస్తామని ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. రాఖీ పండుగ సందర్భంగా మహిళలందరూ ఆనంద్ కుమార్‌కి, బెహరా భాస్కరరావుకి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఎ. ఇ. వెంకటలక్ష్మి, డిఇ విజయ్ కుమార్, 91వ అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, బురెడ్డి గోపి, కంపర కోటేశ్వరరావు, ఊటపల్లి గోవిందు, కొమనాపల్లి త్రినాథ్, మార్కండేయ రాజశేఖర్, ధర్మ, కామేష్, వెంకటరావు, జీవి రమణ, అర్జున్ రావు, దేరెడ్ల సత్యనారాయణ రెడ్డి, కిషోర్, కోనేటి శ్రీను, భాను, లతీఫ్, కోటి, ప్రకాష్, తుంపాల శ్రీను, బలిరెడ్డి శ్రీను, కుమార్, వాసు, నాగేశ్వరరావు, సుబ్బారావు, ఇల్లపు రమణ, ఆచారి, సురేష్, కేబుల్ శేఖరు, రేణుక పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం

ప్రజా రవాణా కమిషనర్ తిరుమలరావు

విశాలాంధ్ర - గాజువాక: ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సంక్షేమమే తమ లక్ష్యమని ప్రజా రవాణా శాఖ కమిషనర్ ద్వారక తిరుమలరావు అన్నారు. గాజువాక ఆర్టీసీ డిపో ఆవరణలో జరిగిన ఆదర్శ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జోన్ 1 అధ్యక్షుడు ఎ.వి.వి.సత్యనారాయణ, విశాఖ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎస్.మధు, జిల్లా కార్యదర్శి టి.ఎస్.రావులు కమిషనర్ ద్వారక తిరుమలరావును ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు అందిస్తున్న బీమాతో పాటు, హయ్యర్ పెన్షన్ ఆప్షన్ ఫోరం ప్రభుత్వ రంగసంస్థల్లో మొట్టమొదటిసారిగా ప్రజా రవాణా శాఖ తీసుకోవడం జరిగిందని కమిషనర్ తెలిపారు. కారుణ్యానియమకాలు చేపట్టడంలో జిల్లా అధికారులు త్వరితగతిన పూర్తి చేస్తున్నారని జిల్లా అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ 1 అడిషనల్ కమిషనర్ రవికుమార్, డి.పి.టి.ఓ అప్పలరాజు, జోన్ 1 కమర్షియల్ మేనేజర్ అప్పల నాయుడు, జోన్ 1 విశాఖపట్నం జిల్లా సి.ఎం.ఈ కె.వెంకటరావు, సి.టి.ఎం జి.సత్యనారాయణ, విజిలెన్స్ అధికారులు దుర్గా ప్రసాద్, మోహన్ రావు, డిపో మేనేజర్ ప్రవినా పాల్గొన్నారు.

యువగళంకు మద్దతుగా టీడీపీ శ్రేణులు పాదయాత్ర

విశాలాంధ్ర - యస్. రాయవరం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో చేస్తున్న పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి కార్యకర్తలు పాదయాత్ర చేశారు. గురువారం మండలంలోని పెనుగొల్లు గ్రామంలో పాదయాత్ర టిడిపి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. నారా లోకేష్ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర చేయడం 200 రోజులు దిగ్విజయంగా సాగడం ఎంతో అభినందనీ యమని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేయడానికి హామీలు ఇవ్వడం జరుగుతుందని 2024లో టిడిపి విజయం ఖాయమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ చెప్పుతున్న విషయాలను ప్రజలకు తెలియజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ రాయవరం పాయకరావుపేట టిడిపి మండల అధ్యక్షులు అమలకంటి అబద్ధం, పెద్దిరెడ్డి చిట్టిబాబు, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకట్రాజు తుమ్మపాల నాగేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, పల్లెల బుజ్జి, అల్లు నరసింహమూర్తి, తన్నీరు ఎరకయ్య, పెద్దిరెడ్డి శ్రీను, విలియం కేరి, సుంకర శ్రీను, ఆశ, కర్రీ చందు, టిడిపి మహిళా నాయకులు రామా కుమారి, ఆకేటి శాంతి, దుబాసి జ్యోతి పాల్గొన్నారు.

గర్ల్స్ కెన్' సిరీస్‌ను ప్రారంభించిన రెక్సోనా

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఫిఫా మహిళల ఫుట్బాల్ లక్ష్యాలకు అనుగుణంగా, ప్రపంచంలోని నంబర్ 1 డియోడరెంట్ బ్రాండ్ అయినటువంటి రెక్సోనా భారతదేశంలో 'బ్రేకింగ్ లిమిట్స్: గర్ల్స్ కెన్' సిరీస్ ను ప్రారంభించింది. దీని ద్వారా ఎక్కువ మంది మహిళా పుట్ బాల్ ప్లేయర్స్ కు మరింత శక్తిని ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యమానికి జీవితాలను మార్చే శక్తి ఉందని రెక్సోనా నమ్ముతుందని, ప్రతి ఒక్కరికి వారు అనుకున్న లక్ష్యాలను అందుకునే అవకాశాలు రాకపోవచ్చునని, ఇలాంటి సమయంలో రెక్సోనా లక్ష్యం కేవలం డియోడరెంట్ గా ఉండిపోవడమే కాదు, ఇది మహిళా ఫుల్ బాల్ ప్లేయర్లలో విశ్వాసాన్ని పునర్నిర్మించడానికి మార్పును. పెంపొందించడానికి ప్రయత్నిస్తుందని ఆ సంస్థ స్టోర్ మేనేజర్ చెప్పారు.

అనుకున్న ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లందుకు, రెక్సోనా బ్రేకింగ్ లిమిట్స్ కార్యక్రమాన్ని పరిచయం చేస్తోందన్నారు.

టీడీపీ నేత చింతలకు అనారోగ్యం

విశాలాంధ్ర - గొలుగొండ: టీడీపీ సీనియర్ నాయకులు మేజర్ పంచాయతీ ఏఏ ఎల్ పురం మాజీ ఎంపీటీసీ చింతల నారాయణమూర్తి నాయుడు తీవ్ర అనారోగ్యంతో విశాఖపట్నం ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. అయితే చింతల నారాయణమూర్తి గుండెకు సంబంధించిన వ్యాధులతోపాటు మెదడులో రక్తం గడ్డ కట్టడంతో హాస్పిటల్లో కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు జాయిన్ చేశారు. అయితే ప్రస్తుతానికి ఐసియులో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - గొలుగొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో పేద అక్కచెల్లెళ్లకు ఇచ్చిన వాగ్దానం మేరకు పెళ్లి కానుకగా ఎస్సీ, ఎస్టీలకు లక్ష రూపాయలు, బీసీ మైనారిటీలకు 50 వేల రూపాయల చొప్పున అందజేస్తున్నారని గొలుగొండ వైస్ ఎంపీపీ జక్కు నాగమణి అన్నారు. గురువారం జోగంపేటలో ఇటీవల వివాహం చేసుకున్న వధువుల కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన జగనన్న పెళ్ళికానుకను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆదేశాల మేరకు వారి వారి ఇంటికి వెళ్లి అందించడం జరుగుతుందని వైస్ ఎంపీపీ నాగమణి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామి నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పంచాడ నాగరాజు, కల్లింపుడి శ్రీను, కువరాల నర్సింగరావు, పారుపల్లి జమ్మిలు, విఆర్ఓ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్టార్ క్రికెటర్ల అభిమాని ఈశ్వర్ మృతి

విశాలాంధ్ర - గాజువాక: ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్, ఢిల్లీ క్యాపిటల్స్‌కు "సైడ్ ఆర్మ్ త్రో" బౌలర్గా సేవలు అందిస్తున్న ఈశ్వర్ గుండెపోటుతో గురువారం మరణించారు. ఈశ్వర్ ఇంటికి భారత వికెట్ కీపర్ శ్రీకర్ భరత్ వెళ్లి మృతదేహానికి నివాళు లర్పించారు. భారత మాజీ ఆటగాడు వేణుగోపాలరావు ప్రోత్సాహంతో స్టార్ క్రికెటర్లకు దగ్గరైన ఈశ్వర్ క్రికెట్ అంటే ప్రాణంగా సేవలందించే వారిని కొనియాడారు. ఈశ్వర్ మృతి పట్ల స్టార్ క్రికెటర్లు రికి పాంటింగ్, డేవిడ్ వార్నర్, వీరేంద్ర సెహ్వాగ్, సౌరవ్ గంగూలీ, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, దినేష్ కార్తీక్, క్రికెటర్లు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. విశాఖలో గాజువాక ప్రాంతానికి చెందిన ఈశ్వర్ మరణం క్రీడాకారుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో గవర్న అనకాపల్లి గ్రామంలో మదర్ మెమోరియల్ మెగా హెల్త్ క్యాంపు జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో 250 మంది ఉచితముగా వైద్య సేవలను పొందారు. కార్యక్రమం ఆళ్ల అప్పలరాజు భార్య వరలక్ష్మి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఆళ్ల శ్రీనివాసరావు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి ఏ.హేమంత్, చిన్నపిల్లల డాక్టర్ నవీన్ కోలాట, ఆర్థోపెటిక్ డాక్టర్ ఆళ్ల వసంత డాక్టర్ సాయి, డాక్టర్ ప్రవీణ్ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ స్టాఫ్ వైద్య సేవలను అందించడం జరిగింది. డాక్టర్ జె రవికుమార్ చేత ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్డి మంగ వేణి కోటేశ్వరరావు, సాధనా సంస్థ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ , ఎక్స్ ఎంపీపీ కోయిలాడ వెంకట, దొడ్డి బాలాజీ, చదరం భాస్కర్‌రావు, బొడ్డేడ రాము వివిధ గ్రామాల నుంచి వచ్చిన 250 మంది ప్రజలకు వైద్య సేవలను పొందారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పంచాయితీ దారకొండ శ్రీరామాలయం కేంద్రంగా రాఖీపౌర్ణమి సందర్భంగా గ్రామ ధార్మిక జట్టు మహిళలు ట్రైనీ కలక్టర్లకు రాఖీలు కట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో రక్షా బంధన్ సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి ఈ నెలాఖరు వరకు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గత అయిదు రోజులుగా శిక్షణలో ఉన్న కలెక్టర్లు జీకేవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ గ్రామాలకు ఆదివాసీల జీవనవిధానం, వారు పండించే పంటలు, వారు తీసుకునే ఆహారం, వారికి ప్రభుత్వం నుండి అన్నీ సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలపై అధ్యయనం చేసి వారి తిరుగు ప్రయాణంలో దారకొండ పంచాయితీ సమరసత సేవా ఫౌండేషన్ గ్రామ ధార్మిక జట్టు మహిళలు వారికి తిలకం దిద్ది వారి చేతులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గొర్లె గణేశ్వరరాజు, జీకేవీధి మండల కన్వీనర్ కొర్రా రాము, గ్రామ కుల పెద్ద గొర్లె శాంతరాజు, గ్రామ ధార్మిక జట్టు మహిళలు ఆదారి సుహాషిని, నన్నొనేని సుధ, పుట్టపుల్లి కాసులమ్మ, అక్కపల్లి సర్వేశ, గొరగలి బింద తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: మాడుగుల గ్రామంలో గల పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ యడ్ల కళావతి వెండి రాఖీలు కట్టారు. పారిశుద్ధ కార్మికులతో పాటు పంచాయతీ సిబ్బంది కూడా వెండిరాఖీలు కట్టి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని నిత్యం శుభ్రంగా ఉంచే పారిశుద్య కార్మికులకు రాఖీ కట్టడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

చింతపల్లి: రక్షాబంధన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని కొమ్మంగి పంచాయతీ నాగులగొంది గ్రామంలో చేయూత వారియర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోదర సోదరీమణుల బంధం బలోపేతం అయ్యేందుకు రాఖీలు కట్టడంతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని చేయూత వారియర్స్ ట్రస్ట్ అధ్యక్షుడు దూనబోయిన రమణ అన్నారు. గురువారం రాఖీ పండుగను పురస్కరించుకుని గ్రామంలో పిల్లలందరికీ రాఖీలు కట్టే కార్యక్రమం నిర్వహించా మన్నారు. ఇదే క్రమంలో మండల కేంద్రంలో ఉన్న నల్లబెల్లి చారిటబుల్ ట్రస్ట్ లో ఉన్న తల్లి తండ్రులు లేని పిల్లలకు అన్నదానం చేయడం, ట్రస్ట్ లో ఉంటున్న పిల్లలతో రాఖీలు కట్టించి విద్యార్థులందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత వారియర్స్ ట్రస్ట్ సభ్యులు ఈరెల్లి రాజేష్, ఇందుగ శేఖర్, ఇమంది మోద గిరి, కిముడు బిలాస్కార్, షేక్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

రక్షాబంధన్ (రాఖి) పర్వదినం గడపగడపలో గురువారం ఘనంగా నిర్వహించారు. సోదర భావాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఏటా జరుపుకునే రక్షాబంధన్ కార్యక్రమం ప్రతి ఇంటిలో అన్నా, చెల్లెళ్ళ, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రతీకగా జరుపుకునే ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని వైకాపా అల్లూరు జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి తన పర్సనల్ సెక్రటరీ ఆయన పైల స్వామికి రాఖి కట్టారు. అదే క్రమంలో తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లకోజు నాగభూషణంకు రాఖీలు కట్టారు.

దుంబ్రిగూడ: మండలంలోని అన్నా, చెల్లెలు అక్క తమ్ముళ్ల అనుబంధాన్ని చాటుకుంటూ రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు తీపిని పంచుకుంటూ పండుగను నిర్వహించుకున్నారు. వారి అనురాగ అనుబంధానికి సంతోషానికి అవధులు లేకుండా పోయింది.

జి.మాడుగుల: మండలంలో రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం జరిగిన రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్క చెల్లెలు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి ఒకరికి ఒకరు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

వి.ఆర్.పురం: మండలంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల , అక్క తమ్ముళ్ల అనురాగానికి ప్రతీకగా అన్నా తమ్ముళ్లకు అక్క చెల్లెలు చేతికి రాఖీలు కట్టి వారి దీవెనలు తీసుకుని ఆనందంగా మిఠాయిలు పంచుకొని రాఖీ పౌర్ణమి వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

'మెన్ ఆఫ్ ప్లాటినం' ప్రచారకర్తగా క్రికెటర్ సూరి కుమార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియాస్ 'మెన్ ఆఫ్ ప్లాటినం' కొత్త అధ్యాయాన్ని పరిచయం చేసింది. ఈ బ్రాండ్ ప్రముఖ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్ ను నూతన ప్రచారానికి ఎన్నుకుంది. ప్లాటినం అంటే శాశ్వతమైన అరుదైన లక్షణాలకు అద్దం పడుతుందని ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా కన్స్యూ మర్ మార్కెటింగ్ డైరెక్టర్ సుజలా మార్టిన్ అన్నారు. ఆరు ఆకర్షణీయమైన డిజిటల్ ఫిల్మ్ లు, టెలివిజన్ రెండిషన్, ప్రింట్ ఇతర కంటెంట్ ఫార్మాట్లో సూర్యకుమార్ ప్రచారం ప్రసారమవుతుందన్నారు. 'ఏ మినిట్ విత్ మెన్ ఆఫ్ ప్లాటినమ్ సూర్యకుమార్ యాదవ్' అనే సిరీస్ ద్వారా ఆయన జీవితంలో మైలురాళ్ళ అందరికి సుపరిచితమయ్యాయన్నారు. ఈ సందర్భంగా క్రికెటర్ సూర్యకుమార్ మాట్లాడుతూ 'మెన్ ఆఫ్ ప్లాటినం ప్రచారంలో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్లాటినం అనేది ఎప్పటికీ వెలసిపోని ఒక లోహం అన్నారు. మెన్ ఆఫ్ ప్లాటినం అనేది ఆత్మాభిమానం, ధైర్యం, దయ, కనికరం తదితర లక్షణాలకు ప్రతీక అన్నారు. నా వృత్తిలో ఈ విలువలు మార్గదర్శకత్వం చేశాయని తెలిపారు.

పవన్ జన్మదిన వేడుకలు వాడవాడలా నిర్వహించండి

విశాలాంధ్ర - చింతూరు: మండల జనసైనికులు జనసేన పార్టీ రాష్ట్ర అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించాలని మండల అధ్యక్షులు మడివి రాజు ఒక ప్రకటనలో జనసేన కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా మండలంలో ఉన్న జనసైనికులు కార్యకర్తలు అభిమానులు అందరూ రెండవ తేదీ జరగబోయే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని కోరారు. శనివారం ఉదయం 9:00 గం.కు చట్టి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి చింతూరు ఐటిడిఏ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని అనంతరం 9:40 గం.కు చింతూరు రాజీవ్ గాంధీ సెంటర్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం ఉంటుందన్నారు.

ఆక్స్ ఫర్డ్ ద్విభాషా ఇంగ్లీష్-తెలుగు నిఘంటువు విడుదల

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 29న ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం విభాగమైన ఆక్స్ ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ద్విభాషా ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు నిఘంటువు కొత్త ఎడిషన్‌ను ఆవిష్కరిస్తున్నట్లు ఆక్స్ ఫర్డ్ ప్రెస్ ఇండియా హెడ్ సుమంత్ దత్తా అన్నారు. కొత్త ఎడిషన్‌లో 3,000 కొత్త పదాలను చేర్చి, ఆక్స్ ఫర్డ్ కాంపాక్ట్ ను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ 27,000 పైగా పదాలు, పదబంధాలు, సామెతలు లాంటి వాటిని తెలుగులో వాటి వివరణాత్మక అనువాదాలను కలిగి ఉందన్నారు. ఇది 1,100 కంటే ఎక్కువ పర్యాయపదాలు, వ్యతిరేక పదాలను కలిగి ఉంది. ఆంగ్లంలో తెలుసు కోవలసిన అత్యంత ముఖ్యమైన పదాలు అయిన 2,000 కీలకపదాలను కలిగి ఉందన్నారు. ఓయూపీ ప్రస్తుతం 12 భారతీయ భాషలలో నిఘంటువులను ప్రచురిస్తోందని చెప్పారు. అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, పంజాబీ, ఒడియా, తమిళం, తెలుగు, ఉర్దూ, హిందీ ఉన్నాయి అన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: శ్రావణ పౌర్ణమి రోజున రాఖీ పౌర్ణమి పరమ పవిత్రమైన రోజు. తిరుమలలో జరిగే నిత్యపూజలు, సేవలు, ఉత్సవాలు, దేవాలయ నిర్మాణం దగ్గర నుంచి, విగ్రహం తయారీ, ప్రతిష్ట, అర్చన మొదలైన విధివిధానాలన్నీ వైఖానస ఆగమ శాస్త్రాన్ని అనుసరించి జరుగుతాయి. ఈ రోజును పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు నెల్లిముక్కు రామాలయంలో జరిగాయి. భక్తులు భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతములు చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దొడ్డి పెద్దలు, గ్రామ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారంటీపై టీడీపీ శ్రేణులకు శిక్షణ

విశాలాంధ్ర - చోడవరం: నియోజకవర్గం ఇంఛార్జి బత్తుల తాతయ్యబాబు మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీ సీతారామ కళ్యాణ మండపం నందు రాబోవు ఎన్నికల మేనిఫెస్టో, భవిష్యత్తు గ్యారంటీ ప్రజావేదిక, శిక్షణ నిర్వహించారు. టీ.డి.పి. అధినేత, మాజీ సి.ఎం. చంద్రబాబు నిర్దేశించిన 2024 ఎన్నికల మేనిఫెస్టో పై ముందుగా తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, కార్యకర్త లు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ష అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియతమ నేత యువకిశోరం శ్రీ నారా లోకేష్ బాబు చేస్తున్న యువగళం పాదయాత్ర 200 రోజులు/ 2700 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయిన సందర్భంగా పట్టణంలో సంఘీభావ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు, నియోజకవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం, నాలుగు మండలాల మాజీ ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీలో అన్యమతస్తులను తొలగించాలి



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: తిరుమలలో వివిధ విధులు నిర్వహిస్తున్న అరాచక పాలకవర్గాన్ని వెంటనే తొలగించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సెయిల్ స్వతంత్ర డైరెక్టర్ కాశీ విశ్వనాధ రాజు డిమాండ్ చేసారు. విశాఖలోని కనకమహాలక్ష్మి ఆలయం దగ్గర నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గంలో అన్యమతస్తులను, లిక్కర్ స్కాంలో ఉన్న నిందితులుగా ఉన్నవారిని, వివిధ రకాల కేసులు ఉన్నవారిని సభ్యులుగా చేర్చారాని ,దానివల్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు , స్థానికుల నుంచి సంతకాల సేకరణ చేసారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్ర, విజయనంద రెడ్డి, పుట్ట గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాల నివారణకు చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో మాతృ మరణాలను తగ్గించడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున పేర్కొన్నారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కమిటీ సభ్యులతో మాతృ, శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏ.ఎన్.ఎం లతో చర్చించి, గర్భిణీ స్త్రీగా నమోదు అయినప్పటి నుండి ప్రసవించే వరకు, ప్రసవానంతర సేవలు సక్రమంగా సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సురక్షితమైన కాన్పుల కొరకు అవసరమైన కార్యచరణ ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ సమా వేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వ రరావు, డా.అశోక్ కుమార్, సూపరింటెండెంట్, డా.టి.రమేష్ కిషోర్, డా.రాజు, పిడయాట్రిక్, డా.ఎస్.జీవన రాణి, డి.వెంకటలక్ష్మి, డా.సంధ్యా దేవి, గైనకాలజిస్ట్ డా.గీతా వందన, డా.శ్రీలక్ష్మి, నాయుడు, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, డా.షర్మిలా కుమారి, డా.ఎ.ఫణి మాధురి, బి.నాగేశ్వరరావు, డెమో, .ఐ.మనోరమ పాల్గొన్నారు.

గంజాయి సాగు చేపడుతున్న ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర - జీకే వీధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా గంజాయి శాశ్వత నిర్మూలనకు పోలీసు శాఖ అహర్నిశలు శ్రమిస్తుంటే అల్లూరి జిల్లా జికె వీధి మండలంలో గంజాయి సాగును గుట్టుగా చేపడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందని జీకే వీధి సీఐ జి అశోక్ కుమార్ అన్నారు. అల్లూరి జిల్లాలోనూ, ఏవోబి సరిహద్దు ప్రాంతంలోనూ ఇప్పటికే ఈ కార్యక్రమం ద్వారా గంజాయిని శాశ్వతంగా నిర్మూలించడం జరిగింది. ఈ క్రమంలో గోప్యంగా సాగు చేస్తున్న గంజాయి తోటలను అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజనల్ అధికారి కె ప్రతాప్ శివ కిషోర్, ఆధ్వర్యంలో జి.కే.వీధి సర్కిల్ ఇన స్పెక్టర్ జి అశోక్ కుమార్ ఎస్ ఐ కె.అప్పలసూరి లు ఆ గంజాయి తోటలను గురువారం ధ్వంసం చేశారు. ఈ నెల 30వతేదీన జి.కె.వీధి మండలం వంచుల పంచాయతీ వై కట్టువీధి గ్రామం వద్ద గంజాయి సాగు చేస్తూ పట్టుబడిన నిందుతులపై జి.కే.వీధి పోలీస్ స్టేషన్‌లో ఎన్ డి పి ఎస్ యాక్టు క్రింద నమోదు చేయబడిన గంజాయి కేసులోని నిందుతులు వై.కట్టువీధి గ్రామానికి చెందిన పాంగి లక్ష్మయ్యకు వండించుకోవడానికి భూమి లేనందున కుటుంబ పోషణ కష్టం అయ్యి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి సాగుచేద్దామని నిశ్చయించుకుని తన వరుసకు చిన్నాన్న అయిన పాంగి సుబ్బారావు ను గంజాయి వేయడానికి 03 సెంట్లు భూమిని అడిగి వచ్చిన లాభంలో కొంత డబ్బు ఇస్తానని చెప్పడంతో దానికి అంగీకరించి ఆ మూడు సెంట్లు భూమిని ఇవ్వగా పాంగి లక్ష్మయ్య ఆ భూమిలో 40 గంజాయి మొక్కలను వేసి వాటిని సాగు చేస్తున్నాడు. పాంగి సుబ్బారావు సాగు చేయుటకు అప్పుడప్పుడు సహాయం చేసేవాడు. ఈ విదంగా తేదీ 30వ తేదీన కూడా ఇద్దరు ముద్దాయిలు గంజాయి తోటలో గంజాయి మొక్కలకు నీళ్లు వేస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించి పోలీసులకు చిక్కారు. దీంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం చింతపల్లి కోర్టుకు తరలించారు.

ఎగువశోభ పంచాయతీలో ఎంపీపీ పర్యటన

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని ఎగువశోభ పంచాయతీ పరిధిలో ఎంపీపీ శెట్టి నీలవేణి గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా కమలాపురం జాం గుడ గ్రామంలో పర్యటించి అక్కడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అనంతరం అంగన్వాడి కేంద్ర నిర్వహణను పరిశీలించి నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సిసి రోడ్లు మంజూరు చేయాలని పాఠశాల, అంగన్వాడి భవనాలు ఏర్పాటు చేయాలని మరదలు నుంచి జాంగుడ వరకు రహదారి సౌకర్యం కల్పించాలని స్థానికులు ఆమెను కోరారు. అనంతరం ఎగువ శోభ పంచాయతీ కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. అదేవిధంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి బోరు మంజూరు చేయాలని స్థానికులు ఆమెను కోరారు. బీసుపురం గ్రామంలో నాడు నేడు ద్వారా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం నుంచి బొర్రా రహదారి వరకు జరుగుతున్న రహదారి నిర్మాణపు పనులను పరిశీలించారు.పూర్తిగా కొండల మీద నుంచి సాగే ఈ రహదారి నిర్మాణంలోనే వర్షాలకు పలుమార్లు శిథిలావస్థకు చేరుతుండడంతో పకడ్బందీగా నిర్మిస్తున్న రక్షణ గోడలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు కోఆప్షన్ సభ్యుడు షేక్ మదీనా, సర్పంచ్ సింహాద్రి ఉన్నారు.

కనకమహాలక్ష్మి ఈఓ శిరీషకు ఘన సన్మానం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మూడేళ్ళ తరువాత కనకమహాలక్ష్మి అమ్మవారికి భక్తులు స్వయంగా అర్చనలు చేసుకునే అవకాశం కల్పించిన దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీషకు బురుజుపేటలోని భక్తులతో పాటు శ్రీ కనకమహాలక్ష్మి చిల్లర వర్తక సంఘం ఘనంగా సన్మానించింది. జంధ్యాల పౌర్ణమి, రాఖీ పండుగ సందర్భంగా గురువారం దేవస్థానం కార్యాలయంలో స్థానికులు శిరీషను శాలువా, పూల మాలతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ శ్రావణమాసం నుండి భక్తులు శ్రీ అమ్మవారిని నేరుగా దర్శించుకోవడంతోపాటు అన్ని రకాల అభిషేకాలు స్వయంగా జరుపుకునే అవకాశం కల్పించడంతో దేవస్థానంను భక్తులు పెద్ద సంఖ్యలో సందర్శిస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో సందడి కనిపిస్తోంది. ఈ సందర్భంగా స్థానిక భక్తురాలు ఎస్. కస్తూరి మాట్లాడుతూ శ్రీ అమ్మవారికి భక్తులు స్వయంగా అర్చనలు చేసుకొనే అవకాశం కల్పించడంతో భక్తుల సంఖ్య పెరిగిందని ఇందుకు ఈఓ శిరీష ప్రధాన పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో స్థానిక భక్తులతో పాటు చిల్లర వర్తక సంఘం ప్రతినిధులు ఎస్. కస్తూరి,ఇ. లక్ష్మి, తులసీరత్నం, ఎస్. కనకమహాలక్ష్మి, దేవస్థానం ఏఈఓ కోన తిరుమలేశ్వరరావు, వేద పండితులు ఘనాపాటి, అర్చకులు శేషు పాల్గొన్నారు.

సీపీఎం సంతకాల సేకరణ

విశాలాంధ్ర - కొమ్మాది: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ, తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీపీఎం మధురవాడ జోన్ కమిటీ విమర్శించింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం కొమ్మాది కూడలి వికలాంగుల కాలనీ వద్ద, శారదా నగర్, మిథిలా పురి వుడా కాలని ప్రాంతాలలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.అప్పలరాజు, పి.రాజు కుమార్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్యతో యువత తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనూతున్నారని అన్నారు. యువతకు ఉపాధి కపించే భాధ్యత నుండి కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తొమ్మిది సంవత్సరాల క్రితం నాలుగు వడలున్న వంట గ్యాస్ 1,150 రూపాయలకు పెంచిందని అన్నారు. రాబోయే ఆరు నెలలలో లోక సభ ఎన్నికలు, ఈ సంవత్సరంలో ఐదు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో ఓట్లు దండుకోవడం కోసం బీజేపీ ప్రభుత్వం వంట గ్యాస్ పై 200 రూపాయలు తగ్గించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి.కిరణ్, బి.నాగేశ్వరరావు, ఆర్.గణేష్, కె.సత్యనారాయణ, సిహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గిరి రైతులకు కెమికల్ పంపిణీ

విశాలాంధ్ర - అనంతగిరి: గిరి రైతులకు రాజ్మా విత్తనాల కెమికల్ పంపిణీ చేస్తున్నామని అనంతగిరి పంచాయతీ అగ్రికల్చర్ అసిస్టెంట్ దీపిక తెలిపారు. బుధవారం వివిధ దినపత్రికలలో కెమికల్ లేకుండా రాజ్మా విత్తనాలు 250 రూపాయలకు పంపిణీ జరిగినట్లు ఈ కెమికల్ సరఫరా జరిగిన తర్వాత ఇస్తామని వార్తలు వచ్చాయి. అందుగాను గురువారం అనంతగిరి పంచాయితీ పరిధిలో గల గిరి రైతులకు పంపిణీ చేశామని మిగిలిన వారు ఎవరైనా ఉంటే సచివాలయంకు వచ్చి విత్తన శుద్ధి కెమికల్ తీసుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ దీపిక తెలిపారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో స్థానిక మెకానిక్ షాపులో మెకానిక్ గా పనిచేస్తున్న చేటూరి శివ నాగ వర్మ బుధవారం అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జి.మాడుగుల మండలం జిఎం కొత్తూరు గ్రామానికి చెందిన శివ నాగ వర్మ, భార్య ధనలక్ష్మి జీవనం సాగిస్తూ ఉన్నారు. శివ నాగ వర్మ జి మాడుగుల మండల కేంద్రంలో గల ఒక మెకానిక్ షాపులో మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే శివ నాగ వర్మ మద్యానికి బానిసై భార్యాభర్తలు మధ్య గొడవడంతో శివ నాగ వర్మ బుధవారం అర్ధరాత్రి తన ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై జి.మాడుగుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ ధరలు తగ్గించడంపై హర్షం

విశాలాంధ్ర - హుకుంపేట: మోదీ ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించటంతో గిరి మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మఠం సర్పంచు శాంతి కుమారి పేర్కొన్నారు. మఠం గ్రామం లో గిరి మహిళలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్యాస్ ధరలు తగ్గించి మోదీ ప్రభుత్వం మహిళలకు కానుక అందించిందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గ్యాస్ కోసం నానా పాట్లు పడేవారన్నారు. బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్యకొండబాబు, రాజంనాయుడు పాల్గొన్నారు.

కుండపోత వర్షం

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గురువారం భారీగా కుండ పోత వర్షం కురిసింది. గురువారం తెల్లవారు నుంచి ఎండ అధికంగా కాసీ మధ్యాహ్నం 2గంటల ప్రాంతం లో కారుమబ్బులతో కూడిన వర్షం కురిసింది. గత రెండు రోజులుగా వర్షం కురవకపోవటంతో అధికంగా ఎండకాసిందని దీని మూలంగానే నేడు భారీ కుండపోత వర్షం కురిసిం దని పలువురు పేర్కొన్నారు. ఈ వర్షం మూలంగా వరదనీరు డ్రైనే జీలో చేరటంతో డ్రేసేజీ మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవటంతో వరదనీరు అరకు పాడేరు ప్రధాన రహదారిపైకి దారళంగా ప్రవహిం చింది. దీంతో మురుగునీరు దుర్గం ధం వేదజల్లటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం అధ్యక్షులు సవలం అమల అధ్యక్షతన సమావేశం జరిగింది. ఏరియా హాస్పిటల్ ను వంద పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి కాంపౌండ్ వాల్, చింతూరులో ఆర్టీసీ మినీ బస్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని, ఎటపాక నుండి పాడేరు వరకు వయా కూనవరం వీఆర్పురం చింతూరు మీదుగా బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని, మోతుగూడెం పిహెచ్సిలో మెడికల్ టెస్టు నిర్వహించే ఫెసిలిటీ కల్పించాలని అలాగే పిహెచ్సి కి సిబ్బందిని నియమించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి, మండల ఉపాధ్యక్షులు ఎడమ అర్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.వెంకటరత్నం, తహశీల్దార్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



విశాలాంధ్ర - హుకుంపేట: సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు కల్పిస్తాము అని ఎన్నికల ముందు హామి ఇచ్చి నేడు యువతను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వం మోడీని గద్దె దించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనరసయ్య పేర్కొన్నారు. మండలం లో పీవీటీజి గ్రామమైన గడ్డిమర్రి గ్రామంలో సీపీఎం పార్టీ నాయకులు సమరభేరి కార్యక్రమం చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధనాలపై సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ పాలన మూలంగా నిరుద్యోగ సమస్య రోజు రోజుకి పెరుగుతుందని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వా విధానలతో ప్రవేట్, ప్రభుత్వ, చిన్న తరహా పరిశ్రమఉ మూతపడటంతో దాదాపుగా రెండు కోట్ల మంది నిరు ద్యోగలై రోడ్డున పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మహిళ నాయకులు హైమావతి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.